TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 280 | శనివారం జూన్ 14 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

» హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
» పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
» విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
» అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
» అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్,జూన్13 :
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.



## అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని
# ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ

» ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
» ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
» ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
» ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

అహ్మదాబాద్,జూన్13:
అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు.

2లో..

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు.. స్పందించిన ఎమ్మెల్సీ కవిత



2లో..

హైదరాబాద్:
ఫార్ములా-ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. "రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం" అని పేర్కొన్నారు.ఫార్ములా ఈ కేసులో ఈనెల 16న విచారణకు రావాలని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోసారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## 16న విచారణకు రండి
# కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు



హైదరాబాద్,జూన్13
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.



2లో..

## మావోయిస్టులు ఉగ్రవాదుల కంటే ప్రమాదమా.: ఎమ్మెల్యే కూనంనేని

- దోషులుగా చేయడం సరికాదు
- కేసీఆర్ కు ఏం తెలియదని చెప్పడం ఏంటీ
- ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్:
మావోయిస్టులను ఉగ్రవాదుల కంటే దారుణంగా మోదీ సర్కార్ చూస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇవాళ సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువా రెడ్డి14 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ..

# ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే

» యథేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
» డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
» ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,జూన్13 :
ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు.

2 లో



# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

## వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

హైదరాబాద్,జూన్13:
తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి,అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

2 లో



# దళితులపై అక్రమకేసులు దారుణం

జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా

హైదరాబాద్,జూన్13:

దళితులపై రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థానికులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు-లో ప్రస్తావించనున్నట్లు- తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరాలను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు.దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించడమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు.

# సంపాదకీయం

## ఆకాశంలో విషాదం!



గుజరాత్‌లోని అహమ్మదాబాద్ నుంచి 242 మంది ప్రయాణికులతో లండన్ బయల్దేరిన ఎయిరిండియా సంస్థ విమానం బోయింగ్%-787-%8 డ్రీమ్‌లైనర్ టేకాఫ్ అయిన కాసేపటికే గురువారం ప్రమాదానికి లోనై కూలిపోవటం ఎంతో విషాదకరం. మన విమానాలు ఎంతో సురక్షితమైనవనీ, ప్రమాదాలకు ఆస్కారం లేనివనీ పేరుంది. ఇప్పుడు కూలిపోయిన విమానం పదకొండేళ్లుగా వినియోగంలో ఉంది. ఈ తరహా విమానాల స్థానంలో కొత్తవి కొనుగోలు చేసే ఆలోచన కూడా ఉంది. ఇంతలోనే ఈ దురదృష్టకర సంఘటన జరిగింది. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ ముఖ్య మంత్రి విజయ్ రూపానీ సహా 169 మంది భారతీయులు కాగా, 53 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ వాసులు, కెనడావాసి ఒకరు వున్నారని ఎయిరిండియా సంస్థ ప్రకటన చెబు తోంది. వీరిలో ఒక్కరు గాయాలతో బయటపడ్డారు. భవనంపై ఈ విమానం కూలడంతో అందులో కూడా మరణాలు సంభవించాయని, చాలామంది గాయపడ్డారని అంటున్నారు. వర్తమాన యుగంలో దేశాల మధ్య అనుసంధానం బాగా పెరిగింది. వ్యాపారం, వాణిజ్యం, చదువు, ఉపాధి, పర్యాటకం లాంటి ఎన్నెన్నో అవసరాల నిమిత్తం ఒకచోటనుంచి మరో చోటుకు ప్రయాణిస్తున్నవారి సంఖ్య పదేళ్ల క్రితంతో పోల్చినా ఎన్నో రెట్లు పెరిగింది. ఒకప్పుడు సంపన్న వర్గాల సొంతం అను కునే విమానయానం ఇవాళ మధ్యతరగతి పౌరులకు సైతం జీవితావసరంగా మారింది. ఎప్పటికప్పుడు అందుబాటులోకొస్తున్న సాంకేతికతలు విమానయానాన్ని సురక్షితం చేశాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మానవ తప్పిదాలకు ఆస్కారం ఉంటుంది గనుక విమాన గమనాన్నీ, దాని తీరుతెన్నులనూ నిర్దేశించగల మెకానికల్, హైడ్రో మెకానికల్ నియంత్రిత వ్యవస్థలు ప్రవేశించాయి. ఇందువల్ల పైలెట్ ఒక కమాండ్ ఇవ్వగానే దానికి సంబంధించిన అనుబంధ మార్పులన్నీ ఒకదాని వెంబడి మరోటి వేగంగా పూర్తవుతాయి. ఈ క్రమంలో ఎక్కడ లోపం కనిపెట్టినా సెన్సర్లు గుర్తిస్తాయి. ఆ వెనకే తక్షణం సరిచే యగల వ్యవస్థలకు సంకేతాలిస్తాయి. ఏకకాలంలో అనేక పనుల్ని క్షణాల్లో చేయగలిగే ఈ వ్యవస్థల కారణంగా పైలెట్ల పని గతంతో పోలిస్తే చాలా మేరకు తగ్గిందనే చెప్పాలి. అయితే పైలెట్ సొంతంగా ఆలోచించాల్సిన అవసరం లేకపోవటం ఇందులోని బలహీ నత. ఏ వృత్తిలోనైనా అనుభవపూర్వకంగా తెలుసుకోగలిగినవెన్నో ఉంటాయి. అన్నీ యంత్రాలే చేయటం ఆ అనుభవాలకు పరిమితులు విధిస్తుంది. మరి ఇంత సాంకేతికాభివృద్ధి జరిగినా ప్రమాదం ఎలా సంభవించిందన్నదే ప్రశ్న. ఒక మాదిరి విశాలంగా, ఒకేసారి 290 మంది ప్రయాణించగల ఈ మోడల్ విమానాలను ప్రపంచవ్యాప్తంగా ఎన్నో విమానయాన సంస్థలు వినియోగిస్తున్నాయి. ఎక్కడా ఆగకుండా ఏకబిగిన వేలాది కిలోమీ టర్లు ప్రయాణించగల సామర్థ్యం దీని సొంతం. అయినా ఈ విషాదం ముంచుకొచ్చింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం చోటుచేసుకుని ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. పైలెట్ నుంచి తక్షణ సాయం అవసరమని సూచించే 'మేడే కాల్' కూడా అందింది. ఆ మరుక్షణమే విమానం ప్రమాదంలో చిక్కుకుంది. దూరప్రయాణం కనుక ఇంధనం అధికంగా ఉంది. దాని వల్ల ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమానాశ్రయం చుట్టుపక్కల ఆవాసాలుండటం ఒక సమస్య. అందువల్ల ఆహారం కోసం వచ్చే పక్షులు విమానాలకు ముప్పు తెస్తాయి. అయితే ఇలాంటి సందర్భాల్లో 92 శాతం వరకూ పెద్దగా ప్రమాదం ఉండకపోవచ్చంటారు. మహా అయితే అత్యవ సర ల్యాండింగ్ తప్పకపోవచ్చు. కానీ ఆ మిగిలిన 8 శాతం మేర ముప్పు పొంచివున్నట్టే లెక్క. పక్షుల గుంపు విమాన మార్గంలో అడ్డు తగలటం, దానికుండే రెండు ఇంజన్లలోనూ అవి చిక్కు కోవటం వంటి కారణాలు ప్రమాదానికి దోహదపడ్డాయా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. అయితే ఈ డ్రీమ్‌లైనర్ రకం విమానాల్లో నిర్వహణా లోపాలున్నాయని చాన్నాళ్లుగా ఫిర్యాదు లందుతున్నాయి. వాటి పర్యవసానంగా విమానాలు కూలిపోవటం వంటివి చోటుచేసుకోలేదుగానీ అవి భారీ కుదుపులకు లోనై ప్రయాణికులు గాయపడిన ఉదంతాలున్నాయని ఏవియేషన్ సేఫ్టీ నెట్ వర్క్ (ఏఎస్ఎన్) గణాంకాలు చెబుతున్నాయి. నిరుడు జనవరిలో అలాస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం ప్రయాణంలో ఉండగా దానికి చిల్లుపడి చొచ్చుకొచ్చిన పెనుగాలి ధాటికి ప్రయాణికులు భయభ్రాంతులకు లోనయ్యారు. అప్రమత్తమైన పైలెట్ చాకచక్యంగా కిందకు దించటంతో ముప్పు తప్పింది. విమానం ఫ్యూజలాజ్ (ప్రయాణికులు కూర్చునే బాడీ) నిర్మాణం సక్రమంగా లేదని, అందువల్ల ముప్పు ఏర్పడే అవకాశమున్నదని బోయింగ్‌లో పనిచేసిన ఒక ఇంజనీర్ నిరుడు వెల్లడించినప్పుడు సంస్థ కొట్టిపారేసింది. విస్తృతంగా పరీక్షలు జరిపాక వెంటనే సమస్యాత్మకం అయ్యేదేమీ లేదని ప్రకటించింది. అయితే ఈ కంపెనీ రూపొందించిన 737 రకం విమానాలు రెండు 2018, 2019 సంవత్సరాల్లో కుప్పకూలి 346 మంది మరణించారు. ఈ రెండు ఉదంతాల్లోనూ తన నేరసంబంధ బాధ్యత నుంచి తప్పించుకోవటానికి అమెరికా ప్రభుత్వంతో గత నెలలోనే ఒప్పందానికొచ్చింది. ప్రభుత్వ పర్యవేక్షణను తప్పించుకునే ప్రయత్నం చేసినందుకు భారీయెత్తున జరిమానా చెల్లించింది. విమానాల తయారీలో నాణ్యతనూ, భద్రతనూ మరింత పెంచుతామని లిఖితపూర్వక హామీ ఇచ్చింది. ఈ దురదృష్టకర ఘటనపై జరిగే దర్యాప్తులో ఉత్పాదక సంబంధ లోపాలపై కూడా దృష్టి పెట్టాల్సివుంది. ఇదే సమయంలో విమానయాన సంస్థలన్నీ భద్రతపై మరింత శ్రద్ధపెట్టి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి.

### అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని

## ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ

మొదటి పేజీ తరువాయి

ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు- తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు- సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు.. స్పందించిన ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని గతంలో ఏసీబీ నోటీసులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

## ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే

మొదటి పేజీ తరువాయి

ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్‌ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టు-బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు-బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ-తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్‌ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## మావోయిస్టులు ఉగ్రవాదుల కంటే ప్రమాదమా.: ఎమ్మెల్యే కూనంనేని

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చలు నడిపేందుకు సిద్ధంగా ఉందని.. కానీ నక్సలైట్స్ తో చర్చలకి ముందుకు రావడం లేదన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజనీర్స్ దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదన్నారు.

' కాళేశ్వరంలో ఇంజినర్లను దోషులుగా చేయుద్దు . ఇందులో కేసీఆర్‌కు తెలియని విషయం ఏమైనా ఉందా కేసీఆర్ సంపన్నమైన రాష్ట్రాన్ని కాళేశ్వరం కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలుపుతున్నాం.. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ఫెయిల్ అయింది.. మాజీ సీఎం ప్రమాదంలో మరణించడం దురదృష్టకరం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోంది. బీఆర్‌ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దు.' అని అని కూనంనేని అన్నారు.

## బిడ్డ కోసం కలలు కన్న యువకుడు పురిట్లోనే బిడ్డ మరణం తట్టుకోలేక ఆత్మహత్య

జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓ యువకుడు ఆత్మహత్య కలకలం రేపుతోంది. సాయిలు అనే యువకుడు ఆస్పత్రి ఆవరణలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే సాయిలు బలవన్మరణానికి గల కారణాలు తెలిసి అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త మరణంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. అప్పుడే పుట్టిన బిడ్డ అనారోగ్యంతో మరణించడంతో ట్టుకోలేక పోయిన సాయిలు అనే యువకుడు ఉరేసుకుని ఆస్పత్రి ఆవరణలో మృతి చెందాడు. జిల్లాలోని జుక్కల్ మండలం మాహమ్మదా బాద్ గ్రామానికి చెందిన పానుగంటి సాయిలుకు కొద్ది నెలల క్రితం వివాహం జరిగింది. భార్య గర్భవతి కావడం, భార్యకు పురిటి నొప్పులు రావడంతో డెలివరీ కోసం ఆస్పత్రికి తీసుకొచ్చాడు. మరికొద్ది గంటల్లో తమకు బాబో, పాపో పుట్టబోతున్నారని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ వారి ఆనందం ఎంతో సేపు నిలవలేదు. డెలివరీ తర్వాత వైద్యులు చెప్పిన విషయంతో సాయిలు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సాయిలు భార్యకు పండంటి మగ బిడ్డ జన్మించాడు. దీంతో కుటుంబసభ్యులతో పాటు సాయిల ఆనందం అంతా ఇంతా కాదు. కానీ బాబు పుట్టిన వెంటనే అనారోగ్య సమస్యతో మరణించాడు. ఈ విషయాన్ని సాయిలుకు చెప్పారు ఆస్పత్రి సిబ్బంది. పుట్టిన బిడ్డను చూడాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న యువకుడికి కుమారుడి మరణవార్త విని చలించిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన సదరు యువకుడు ఆస్పత్రి ఆవరణలోనే ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన భార్య తీవ్రంగా విలపించింది. ఓ వైపు అప్పుడే పుట్టిన బిడ్డ, మరోవైపు కట్టుకున్న భర్త ఇలా బలవన్మరణం చెందడంతో ఆ భార్య బాధ వర్ణణాతీతం. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిలు మృతితో మహహ్మదాబాద్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## 9 ఏళ్ల క్రితం కేసు కొట్టేయండి 20కి వాయిదా వేసిన హైకోర్టు

తొమ్మిదేళ్ల క్రితం గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ- గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్‌రెడ్డితో పాటు- ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్ది రాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీ- సులు జారీ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.

## మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

### అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్

మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు- మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు- మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు- ముఖ్యమైనదని కేటీ-ఆర్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

# నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి

- వార్షిక తనిఖీల్లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- సారంగాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు , సిబ్బంది పనితీరు భేష్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూన్ 13 :** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై



ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5s అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో



మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ముందు గా1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతార, నేరెళ్ల మధ్యదారిలో రోడ్డు పై మావోయిస్టులు అమర్చిన మందు పాత్రర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సారంగాపూర్ ఎస్.ఐ లు దత్తాద్రి, సదకర్, కుమారస్వామి, సుధీర్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి



మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం మరియు ఎయిర్ ఇండియా వారు మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాస్, పెద్ది వెంకన్న, హట్యా నాయక్, పొక్కుల సదానందం, బుర్ల ప్రభాకర్, మేడ వెంకట్, జిలకర శ్రీహరి, ఓలం విద్యాసాగర్, కొడం శ్రీనివాస్, నరసింహారావు, జరుపుల వీరన్న, హేమంత్ రెడ్డి, బద్రు, శ్రీనివాస్ రెడ్డి, సంద వెంకన్న, పొక్కుల , పరమాత్మ చారి, నేతుల వెంకన్న, దేవ్ సింగ్, వెంకటేశ్వర్లు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమణ వ్యాధులపై జిల్లా వైద్యాధికారి సమీక్ష

మహబూబాబాద్, జిల్లా ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అసంక్రమణ వ్యాధులపై పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరములు పైబడిన ప్రజలందరికీ రక్తపోటు, డయాబెటిక్ వ్యాధుల స్క్రీనింగ్ చేసి ఎవరైనా నిర్ధారించబడితే వారికి ప్రతి క్రమం తప్పకుండా మందులను వాడివ్వాలని పేర్కొంటూ, టెలి మానస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా కౌన్సిలింగ్ చికిత్సలను అందించాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆబా కార్డులను విరివిగా జనరేట్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు జిల్లా ఉపమాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, ఎన్ హెచ్ ఎం డి డి ఎం సౌమిత్, సూపర్వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి
- పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్.



**నిజామాబాద్ (మన వెలుగు) జూన్ 13 :** రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యూ) ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు ప్రైవేట్ విద్యా సంస్థలు లక్షలాది రూపాయలు ఫీజులు పెట్టి విద్యార్థుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని , బుక్స్ యూనిఫామ్, షూ,ల్యాబ్,ఈవెంట్స్, సైన్స్ ఫెయిర్ రకరకాల పేర్లతో ఫీజుల దోపిడీ చేస్తున్నారని,వీటిని నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని ,వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు .ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసిన తెలంగాణ విద్యా కమిషన్ "తెలంగాణ ప్రైవేట్ అండ్ ఎయిడెడ్ స్కూలు రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు 2025 " పేరిట జనవరి 24 రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు .అదేవిధంగా పేద విద్యార్థులు చదువుకునే ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని కోరారు. మీరిచ్చిన జెన్యూన్ డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్ , నగర నాయకులు సాయికిరణ్,రాజు,చరణ్ తేజ,రెడ్డి,వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వేషంలో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్





- రూ. 15.30 లక్షల నగదు, బంగారం, 3 కార్లు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం

**కరీంనగర్ రూరల్ (మన వెలుగు) జూన్ 13 :** అమాయక ప్రజలను స్వామి వేషంలో పూజలు చేస్తామంటూ నమ్మించి, లేనిపోని పూజల పేరుతో డబ్బు దోచుకుని, బెదిరింపులకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 15 లక్షల 30 వేల నగదు, 7 తులాల బంగారం, మూడు కార్లు (ఒక క్రెటా, ఒక బాలెనో, ఒక తార్), మరియు 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు:-గత పదిహేను రోజుల క్రితం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గజ్జి ప్రవీణ్ (25) తండ్రి కనకయ్య, ఆర్టీసీ వేములవాడ డిపోలో డ్రైవర్గా పనిచేస్తూ ఒక ప్రమాదంలో ఎడమ కాలు విరిగింది. అతని తల్లి కూడా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని, పది రోజుల క్రితం స్వామి వేషంలో ఉన్న ఒక వ్యక్తి గజ్జి ప్రవీణ్కు పరిచయమ య్యాడు.అతను ప్రవీణ్ ఇంట్లో ఏమీ బాగోలేదని, ఇంటి పక్కనే క్వింటాల్ వరకు బంగారు కడ్డీ ఉందని, దానిని బయటకు తీసి పూజలు చేస్తే కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, లేకపోతే అతని తండ్రి నెల రోజులలోపు చనిపోతాడని నమ్మబలికాడు. అందుకు పూజలు చేయాలని, కావాల్సిన పూజా సామాగ్రి కొనుగోలు చేయాలని మాయమాటలు చెప్పి, విడతలవారీగా రూ. 3 లక్షలు, రూ. 5 లక్షలు, రూ. 10 లక్షలు – మొత్తం రూ. 15 లక్షల 30 వేల నగదు గజ్జి ప్రవీణ్ వద్ద పూజల పేరుతో, పూజా సామాగ్రి పేరుతో వసూలు చేశాడు.డబ్బులు తీసుకున్న తర్వాత, నిందితులు కొంత పూజా సామాగ్రి కొనుగోలు చేసి, ఇంటి పక్కనే ఒక గొయ్యి తవ్వి, కుంకుమ, పసుపు చల్లి, అందులో నుంచి ఒక డబ్బా(బంగారం అని నమ్మబలికి) ఇచ్చి, అందులో కిలో బంగారం ఉంటుందని చెప్పి ప్రవీణ్ ఇంటిలోని దేవుడి గదిలో పెట్టించారు. ఇంకా డబ్బులు కావాలని బెదిరింపులకు పాల్పడుతూ, "లేకపోతే మీ నాన్నను ఇక్కడే చంపి పాతిపెడతామని హెచ్చరించారు. వారి బెదిరింపులకు భయపడిన ప్రవీణ్, చుట్టుపక్కల వారి వద్ద నుండి మరికొంత డబ్బు తీసుకొని వారికి ఇవ్వడం జరిగింది.

## మొహర్రం కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 13 :** షియా ముస్లింలకు అత్యంత పవిత్ర మైన మొహర్రం కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో శుక్రవారం ఫోన్ లో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం 2023లో మొహర్రం నిర్వహణకు నిధులు విడుదల చేసిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. మొహర్రం కు



ఏనుగుపై ఊరేగింపు తీయడం షియా ముస్లింల సంప్రదాయమని గుర్తు చేశారు. 2024లో ఏనుగుపై ఊరేగింపు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని.. ఇది షియా ముస్లింల మనసులను గాయపరిచిందని వివరించారు. ప్రభుత్వం ఈసారి ఇలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎంత వైభవంగా, సంప్రదాయ బద్ధంగా మొహర్రం ను నిర్వహించిందో కాంగ్రెస్ ప్రభుత్వం అంతే వైభవంగా మొహర్రం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ నిధుల విడుదల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, మొహర్రం ను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.

# కోడలుపై మామ గొడ్డలితో దాడి

- అస్పత్రికి తరలించిన స్థానికులు
- భూ వివాదాలే ప్రధాన కారణమా..?
- సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన పోలీసులు



**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 13 :** భూవివాదంలో కోడలు కొరకరాని కొయ్యగా మారిందనే నెపంతో మామ విచక్షణ రహితంగా కోడలుపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపాడుగు గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...జగిత్యాల జిల్లా గొల్లపల్లి అగ్గిమల్ల గ్రామనికి చెందిన సట్ట రాజయ్య కు నాలుగురు కుమారులు(సట్ట మల్లయ్య, సట్ట భూమన్న, సట్ట నారాయణ, సట్ట శ్రీనివాస్ ) కాగా అన్నదమ్ములలో సట్ట నారాయణ మూడో కుమారుడు. మిగిలిన ముగ్గురు మృతి చెందడంతో భూమికి వారసులు లేకపోగా మల్లయ్య కుమారుడు సత్తయ్య కోడలు లత భూమికి వారసులుగా ఉంటారని గ్రహించిన నారాయణ కొడుకు దుబాయ్ జీవనోపాధికై వలస వెళ్లడంతో అదును చూసి కోడలుపై దాడికి దిగినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికే ఇల్లు, భూమి కోర్టు తగాదాలతో గత 5సంవత్సరాలనుండి కోర్టులో ఉండగా, సట్ట నారాయణ అదును చూసి తన ట్రాక్టర్ తో పొలాన్ని చదును చేసే క్రమానికి పూనుకున్నాడు. సంఘటన స్థలంలో ట్రాక్టర్ తో చదును చేస్తుండగా కోడలు సట్ట లత వచ్చి ఇదేంటని ప్రశ్నించగా గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేశాడు. కాగా తీవ్ర గాయాలైన కోడల్ని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ట్రాఫిక్ బారికేడ్లను అందజేసిన వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యం

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 13:** నిజామాబాద్ నగరంలో ఈనెల 29నా ప్రారంభం కానున్న వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యం ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ కి, 100 బారికేట్లను అందజేశారు.ఈ సందర్భముగా ఏసిపి మాట్లాడుతూ బారికేడ్లను నగరములో ట్రాఫిక్ ను నియంత్రించడానికి మరియు రోడ్ పైన ఇతర అవసముల కొరకు ఉపయోగిస్తామని తెలిపినారు, వాహనదారులు రోడ్ పైన వాహనములు పార్కింగ్ చేయవద్దని, పార్కింగ్ సెల్లార్, పెయిడ్ పార్కింగ్ మరియు కాలి స్థలములలో చేయవలెనని సూచించారు. వాహనదారులు రోడ్ నియమాలను పాటించాలని తెలిపినారు.






ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మిగతా హాస్పిటల్స్ యాజమాన్యం మరియు వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని తెలిపినారు. హాస్పిటల్ యాజమాన్యం బోదు అశోక్ బిజినెస్ డెవలప్మెంట్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ హాస్పిటల్ యందు సెల్లార్ పార్కింగ్ కలదని, వాలెట్ పార్కింగ్ సౌకర్యం ఉంటుందని అలాగే ట్రాఫిక్ నియంత్రణలో తమ భాగస్వామ్యం ఎల్లపుడు ఉంటుందని తెలిపినరు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్ఐ వినోద్, శేఖర్, ఆర్ఎస్ఐ సుమన్, చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షర్యాభ్యాసం

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జూన్ 13 :** ముఖ్య అతిథిగా జీడిమెట్ల సిఐ తో కలిసి హాజరైన కాంగ్రెస్ నేత బుచ్చిరెడ్డి..కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్, మెట్కానిగూడ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో జీడిమెట్ల సిఐ మల్లేష్ , ఎం.ఈ.ఓ జెమినితో కలిసి గాజులరామారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ బుచ్చి రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని, చిన్నారులకు, వారి తల్లితండ్రులకు తన శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి చేతుల మీదగా విద్యార్థులకు పలకలు, పాఠ్య పుస్తకాలు, షూస్, బెల్టు, టైలు అందచేసి ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక, విద్యా ఆధారిత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో నమ్మకం పెరుగుతుందని అన్నారు. పిల్లలకు మొదటి అక్షరం నేర్పే ఈ క్షణాలు వారి జీవితంలో చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.





ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు తబిత , ఉపాధ్యాయులు అంజయ్య విజయ, స్థానిక నాయకులు అంజి ముదిరాజ్, అంజిరెడ్డి, అంజి యాదవ్, ఈగ ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి పాలుకొన్నారు..

# దొంగలు దొంగలు కలిశారు..దొంగ పిర్యాదులు చేశారు

**- తప్పుడు పిర్యాదులు చేయించిన వారిపై పరువు నష్టం దావా తప్పదు**
**- నక్క రాజలింగును నిండా ముంచేందుకు కుట్రలు చేస్తున్న దోపిడీ దారులు**
**- నిధుల దుర్వినియోగంలో క్రిమినల్ కేసులు తప్పవు**
**- చట్టాలు దోపిడీ దారులకు చుట్టాలు కాదు**
**- తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణ**

**బుగ్గారం (మన వెలుగు) జూన్ 13 :** ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకున్న దొంగలు అంతా కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో దొంగ పిర్యాదులు చేయించారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద




విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత వృద్ధుడు నక్క రాజలింగు కు మద్యం త్రాగించి, మాయ మాటలు చెప్పి తప్పుడు, అసత్యపు ఆరోపణలతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనపై పిర్యాదు చేయించారని ఆయన వివరించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం, భూ కబ్జాలు, అక్రమ కట్టడాలు, ఇతర అవినీతి, అక్రమాలను బయట పెట్టినందుకే కుట్ర పూరితంగా తనపై తప్పుడు ఆరోపణలతో నక్క రాజలింగును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. నక్క రాజలింగుకు జరిగిన అన్యాయంపై చట్టబద్ధంగా, భారత రాజ్యాంగ బద్దంగా ధర్మంగా న్యాయ పోరాటం జరుగుతుందని వివరించారు. ఆ పోరాటంలో ఫలించే విజయం ద్వారా నక్క రాజలింగు చేకూరే సుమారు రూ.8,40,000 ఎనిమిది లక్షల నలభై వేల రూపాయల లబ్ధిని చెడగొట్టేందుకే ఈ దోపిడీ దారులు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ దోపిడీ దొంగల్లోని ఒక వ్యక్తే గతంలో కుట్రతో నక్క రాజలింగు కు చెందిన 14 గుంటల భూమిని అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డుల్లో తొలగించి ఇతరుల పేరున నమోదు చేయించి రాజకీయంగా లబ్ధి పొందినట్లు తెలిసిందన్నారు. నేడు కూడా అదే వ్యక్తి నక్క రాజలింగుకు భూమి రికార్డుల్లో నమోదు కాకుండా అడ్డుకునే కుట్రల్లో భాగమే ఈ ఎత్తుగడలు, ఈ తప్పుడు పిర్యాదులు అని పేర్కొన్నారు. నక్క రాజలింగు ఒక్కడే కాకుండా అనేక మంది ఈ దోపిడీ దొంగల అరాచకాల వలన భూమిని రికార్డుల్లో కోల్పోయారని వారందరికీ న్యాయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. నిజంగా న్యాయం కోరుకునే వారు ఇలాంటి అసత్యపు ఆరోపణలతో తప్పుడు పిర్యాదులు చేయరని, అస్సలు విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. త్వరలోనే ఈ దోపిడీ దారుల, దోపిడీ దొంగల నిజ స్వరూపం కూడా బయట పడబోతుందని, వీరివల్ల ఎంతమందికి, ఎంత నష్టం జరిగిందో... బుగ్గారం గ్రామానికి, గ్రామ ప్రజలకు, పేదలకు, దళితులకు కూడా ఈ దోపిడీ దారుల వలన కలిగిన కష్టాలు, నష్టాలు, నిలిచి పోయిన అభివృద్ధి, వీరు అడ్డుకున్న లబ్ధి, అన్ని వివరాలతో తగిన ఆధారాలతో సహా బయట పెడుతామని చుక్క గంగారెడ్డి తెలిపారు. ప్రజలు అందరినీ, అన్నింటినీ ఎప్పటి కప్పుడు గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలే ఈ దోపిడీ దొంగలకు తగిన గుణ పాఠం చెప్పి తీరుతారని చుక్క గంగారెడ్డి హితవు పలికారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్కుల పంపిణీ



**మల్లాపూర్ (మన వెలుగు) జూన్ 13 :** మల్లాపూర్ మండలం పాతదాంరాజ్ పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సమదుస్తులు, పాఠ్యపుస్తకాలు అలాగే నోట్ బుక్కుల పంపిణీకి ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఉచితంగా ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అలాగే నోట్ బుక్కుల ను అందజేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మామిడాల గంగాధర్,మైదాసు శ్రీనివాస్, కొత్తూరి గంగారెడ్డి,ఇప్పపెల్లి గణేష్,సుతారి రాజేందర్,గోపిడి నరేష్,మొగిలి రాజేందర్,ఏగ్యారపు నరేష్ ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలకి ప్రభుత్వ అనుమతులు లేవు



**- నూతన బ్రాంచిలో అడ్మిషన్స్ తీసుకోకూడదు.**
**- జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ వెల్లడి**

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 13 :** నిజామాబాద్ నగరంలోని 'శ్రీ చైతన్య స్కూళ్ల' పరిస్థితి. స్కూల్ నిర్వహణ కోసం నగరంలోని బైపాస్ రోడ్డులోని నూతన బిల్డింగ్ పనులు పూర్తి కాకుండానే, స్కూల్ కు అనుమతులు తీసుకోకుండానే కొత్త బ్రాంచ్లను ఓపెన్ చేశాయని,అందుకు పేరెంట్స్ కు కట్టు కథలు చెప్పి రూ. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వెలువెత్తడంతో జిల్లా విద్యశాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు శ్రీ చైతన్య పాఠశాలలో పిల్లలను అడ్మిషన్లు చేయకూడదని శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు.శ్రీ చైతన్య పాటశాల కొత్త బ్రాంచి నిజామాబాద్ బైపాస్ రోడ్ లో నేషనల్ మార్ట్ వేణుకలలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలకి ప్రభుత్వ అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలను శ్రీ చైతన్య పాటశాల నిజామాబాద్ బైపాస్ రోడ్ లో నేషనల్ మార్ట్ వేణుకలలో ఉన్న పాఠశాలలో అడ్మిషన్ చేయకూడదని సూచించారు.

## రాకల శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించిన పాఠశాల యజ మాన్యం

- **సొంత నిధులతో డిజిటల్ క్లాస్ రూమ్ లో స్మార్ట్ టీవీ ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులుర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ఎస్కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి సొంత నిధులతో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ కి సంబంధించిన స్మార్ట్ టీవీలను ప్రారంభించారు. ముందుగా ముఖ్య అతిథులుగా హాజరైన వారికి ఆయన ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించి పూల బొక్కెను అందజేశారు. కార్యక్రమానికి ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీసీఈఓ %చీ%. శోభారాణి, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాల అయినప్పటికీ ప్రవేట్ పాఠశాలకు ధీటుగా స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో తల్లితండ్రులు డబ్బులు లేకపోయిన గవర్నమెంట్ స్కూల్ పై వున్నా అపోహలతో పిల్లలను ప్రైవేట్ స్కూల్ లో చేర్పిస్తున్నారని ఇకనైనా తల్లితండ్రులు అపోహలు మానుకొని పిల్లలను గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించి చదువు

## మహిళను హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

**- ఒక్కరికీ 15 వేల రూపాయలు జరిమాన**

**జగిత్యాల రూరల్ (మన వెలుగు) జూన్ 13 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తేదీ 08-06-2022 న మొరపల్లి గ్రామ శివారులో గల చెరువులో ఎవరో గుర్తు తెలియని మహిళ అనుమాదాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నది అనే గ్రామ సెక్రెటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ అనుమానాస్పద మహిళ మృతి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును అప్పటి సీ.ఐ కృష్ణ కుమార్ గారు దర్యాప్తు చేయడం చేయగా సదరు మహిళ పేరు అంజలి గ్రామము తాటిపల్లి మండలం మల్యాల గా గుర్తించడం జరిగింది. ఈ యొక్క కేసు ను మరింత లోతుగా విచారణ చేయగా అంజలి యొక్క మానసిక ఆరోగ్యం బాగా లేక ఆమె యొక్క భర్త అయిన కోట్ల రాజశేఖర్ చాలా ఆసుపత్రులు తిరిగి ఎక్కడ కూడా ఆరోగ్యం నయం కాకపోగా అతను మానసిక ఒత్తిడికి గురై తన యొక్క భార్యను చంపడం వల్ల తాను సంతోషంగా ఉండవచ్చని పథకం ప్రకారం అతని స్నేహితుడైన అడువాలు నరేష్ ను సంప్రదించి వారు ఇద్దరు కలిసి మోరపల్లి గ్రామ శివారులో గల చెరువు దగ్గరికి తేదీ 07-06-2022 రోజున అంజలిని తీసుకొని వెళ్లి పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి చెరువులో పడేయడం జరిగింది.కేసు ను దర్యాప్తు చేసిన పోలీసులు ఈ యొక్క నేరం చేసిన నిందితులు అయన కోట్ల రాజశేఖర్, వయస్సు 33 సంవత్సరాలు,అడువాలు నరేష్ వయస్సు 27 సంవత్సరాలు, అను ఇద్ధరని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి శ్రీ ఎస్. నారాయణ ఫాస్ట్ క్లాస్ అడిషనల్ డిస్ట్రిక్, సీసన్ జడ్జి జగిత్యాల ఇద్ధరు నిందితులకు జీవిత ఖైదు పాటు ఒక్కరికీ 15 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసును పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కొర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్ష పడటానిక కృషిచేసిన అడిషనల్ పీపీగా మల్లేశం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎస్ఐ అనిల్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ మరియు సిఎంఎస్ కానిస్టేబుల్ రాజులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను సన్మానించిన ఎమ్మెల్యే



**బోథ్ (మన వెలుగు) జూన్ 13 :** ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండ మండలంలోని కుంటాల ఏఎస్ హెచ్ ఆశ్రమ బాలికల పాఠశాలలో చదివి ఇటీవల వెలువడిన ఎస్ ఎస్ సి ఫలితాల్లో డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రాథోడ్ శ్రుతి (548) పి. శరణ్య (537) లను శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నెరడిగొండ లోని తన నివాసంలో శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఇక ముందు కూడా ఇలాగే మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పండరీ, పాండు తదితరులు ఉన్నారు.

# రేవంత్ రెడ్డిని విమర్శిస్తే తరిమికోట్టుతాం..

# కేటీఆర్ ఖబర్దార్..!

**- కాళేశ్వరం దోపిడీ బట్టబయలైంది**
**- మామా అల్లుళ్లు ఉక్కిరిబిక్కిరి**
**- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 13** తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అసహనం చెంది బీఆర్ఎస్ నేత కేటీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి మండిపడ్డారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఇప్పుడు కమిషన్ విచారణలో అసలు ముఖాలు బయటపడుతున్నాయి. మామా అల్లుళ్లు %-% కేసీఆర్, హరీష్ రావు %-% అవినీతి నిండా కూరుకుపోయారు" అని ధ్వజమెత్తారు.జ్యుడీషియల్ విచారణ ఎదుర్కొంటున్న వీరికి శిక్ష తప్పదు. తామెంత గొప్పవాళ్లమో తెలిసిపోతుంది. సీఎం రేవంత్ రెడ్డికి దేశవ్యాప్తంగా గుర్తింపు రావడాన్ని ఓర్చుకోలేక కేటీఆర్ అవాకులు చవాకులు పేలుస్తున్నారు" అని వ్యాఖ్యానించారు.ప్రజలు గత పదేళ్ల అవినీతి పాలనకు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్ను ఓడించి కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకువచ్చారు. అయినా ఇప్పటికీ బీఆర్ఎస్ నాయకులు ప్రజల తీర్పును గౌరవించకుండా సీఎం రేవంత్పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు" అని విమర్శించారు.మరొకసారి రేవంత్ రెడ్డిని తక్కువ చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోం కేటీఆర్ మరోసారి సీఎం



రేవంత్ రెడ్డిపై నోటికొచ్చినట్టు మాట్లాడితే, కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. ఎక్కడికక్కడ నిలదీసి, ప్రజల్లోనే మీరు తగిన బుద్ధి చెబుతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదు!" అని భూపతిరెడ్డి హెచ్చరించారు.బీఆర్ఎస్ నేతలు అధికారం కోల్పోయిన తర్వాత మానసికంగా కుంగిపోయారు. ఇంట్లోనే కలహాలు మొదలయ్యాయి. కాళేశ్వరం దోపిడీ అసలు రంగు కమిషన్ విచారణలో బయట పడుతోంది. ఇప్పుడు పిచ్చి పిచ్చిగా మాట్లాడటం తప్ప వారికేం మిగలలేదు" అని ఎద్దేవా చేశారు.నిజామాబాద్ జిల్లాకు మంత్రిపదవి ఖాయం!" భూపతిరెడ్డి మాట్లాడుతూ, "మంత్రివర్గ విస్తరణలో జిల్లాకు అన్యాయం జరిగింది. ఈ విషయాన్ని అధిష్టానానికి విన్నవించాం. మిగిలిన మూడు మంత్రిపదవుల్లో ఒకటి నిజామాబాద్కు ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, రూరల్ యువజన అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్,సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణు రాజ్, సీనియర్ నాయకులు ఆది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు**
**- స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు.**



**నిజామాబాద్, ప్రతినిధి (మన వెలుగు) జూన్ 13 :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 13 :** నిజామాబాద్ నగరంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వప్న తెలిపారు. ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం... విశ్వసనీయ సమాచారం మేరకు నిజామాబాద్, జకీర్ ఫారం హౌస్లో తనిఖీలు చేయగా షేక్ షకీల్, దాగే దాతూరం,దాతే మధుకర్లు కలిసి గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురిని పట్టుకొని వారినుంచి మొత్తం 184 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. షేక్ షకీల్ వద్ద 134 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని విచారించగా అతని మధుకర్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. సమాచారం మేరకు మధుకర్ ఇంటికి వెళ్లి తనిఖీలు చేపట్టగా అక్కడే ఉన్న దాతూరం వద్ద మరో 50 గ్రాముల ఎండు గంజాయినీ, ఒకసెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని ముగ్గురిని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

# అన్నను చంపిన తమ్ముడు

**జగిత్యాల ప్రతినిధి( మన వెలుగు) జూన్ 13 :** జగిత్యాల జిల్లాలో దారుణం చోటుచేసుకుంది పెగడపల్లి మండలం ఐతుపల్లిలో గ్రామంలో మద్యం మత్తులో సొంత అన్న అయిన కూన నర్సయ్య ను సొంత తమ్ముడు రాములు హతమార్చిన సంఘటన చోటుచేసుకుంది. తాగిన మైకంలో అన్నదమ్ముల మధ్య గొడవ జరుగగా సొంత అన్న నరసయ్యను తమ్ముడు



రాములు తలపై కర్రతో కొట్టడంతో తలకు తీవ్రంగా గాయాలు అవ్వడంతో నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.




# దక్షిణాదిలో క్యాస్టింగ్ కౌచ్.. నా మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారు: నటి

క్యాస్టింగ్ కౌచ్‌ను ఉద్దేశించి గతంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారని 'దంగల్' నటి ఫాతిమా సనా షేక్ తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పు పట్టలేదని ఆమె అన్నారు. ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నా వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తం క్యాస్టింగ్ కౌచ్ ఉంటుందని నేను చెప్పలేదు. ఆ పరిశ్రమలో నాకు ఎదురైన సంఘటనలను గురించి మాత్రమే చెప్పా.

నా

వ్యాఖ్యల చుట్టూ అనవసర రాద్ధాంతం జరిగింది. మహిళలకు ప్రతి పరిశ్రమలో ఇలాంటి సందర్భాలు ఎదురవుతూనే ఉంటాయి. నా వ్యాఖ్యలను ఎందుకు తప్పుగా అర్థం చేసుకున్నారో తెలియడం లేదు. నన్ను ఇబ్బందిపెట్టిన వ్యక్తి ఒక చిన్నస్థాయి క్యాస్టింగ్ ఏజెంట్ లేదా నిర్మాత అయి ఉండొచ్చు. అంతేకానీ, ఆ పరిశ్రమ మొత్తాన్ని నిందించడం నా ఉద్దేశం కాదు" అని ఆమె స్పష్టతనిచ్చారు. 2015లో విడుదలైన 'నువ్వు నేను ఒకటవుదాం' అనే తెలుగు సినిమా కోసం ఫాతిమా వర్క్ చేశారు. ఈ సినిమా తర్వాత ఆమె 'దంగల్'లో భాగమై గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె దక్షిణాదిలో వర్క్ చేయడంపై మాట్లాడారు. ఈ పరిశ్రమలో తనకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టారు. "దక్షిణాదిలో సినిమాలు చేస్తున్న రోజుల్లో ఒక క్యాస్టింగ్ ఏజెంట్ నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా అని అడిగాడు. అతడి మాటల్లోని ద్వంద్వార్థం మొదట నాకు అర్థం కాలేదు. పాత్ర కోసం ఎంతయినా కష్టపడతానని చెప్పా. కానీ, ఆ వ్యక్తి మాత్రం అదే మాటను పదేపదే అడిగాడు. దాంతో అతడి మాటల్లోని అర్థాన్ని గ్రహించా. హైదరాబాద్‌లో మరో సంఘటనను ఎదుర్కొన్నాను. అక్కడ కొంతమంది నిర్మాతలు హీరోయిన్స్‌తో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఓపెన్‌గా మాట్లాడుతుంటారు" అని ఆమె చెప్పారు.

# 2 గంటల్లో 7 ప్రాజెక్టులు చేశా : అమితాబ్ బచ్చన్



తన డైలీ లైఫ్ స్టైల్‌ను తెలియజేస్తూ తరచూ బ్లాగ్‌లో పోస్టులు పెడుతుంటారు అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్. తాజాగా ఆయన తన వర్క్ లైఫ్ గురించి పోస్ట్ పెట్టారు. సుమారు 2 గంటల్లోనే తాను చాలా వర్క్స్ చేశానని చెప్పారు. వర్క్‌లో తన స్పీడ్ చూసి ఒక దర్శకుడు చమత్కారం చేశాడని అన్నారు. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం కరెక్ట్ కాదని దర్శకుడు తనతో చెప్పారని ఆయన పేర్కొన్నారు."పని చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది. కేవలం రెండు గంటల్లో ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల కోసం వర్క్ చేశా. అవన్నీ కూడా ఒక వాణిజ్య ప్రకటన కోసమే అయినప్పటికీ ఇంత త్వరగా వాటిని పూర్తి చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. వర్క్‌లో నా స్పీడ్ చూసి దర్శకుడు, సిబ్బంది షాకయ్యారు. పని చేసే విధానాన్ని నేను పాడుచేస్తున్నానంటూ ఆయన చమత్కారం చేశారు. కానీ, నాకు మాత్రం ఇలా వర్క్ చేయడం చాలా సంతోషంగా అనిపించింది. సినిమా పైనే ఆధారపడే ఎంతోమంది కార్మికులను దృష్టిలో ఉంచుకుని వారి కోసమే నేను వరుస వర్క్స్ చేస్తున్నా" అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. తాను కెరీర్ ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకూ సినీ ప్రపంచంలో తాను ఎన్నో మార్పులు చూశానని ఆయన రాసుకొచ్చారు. 82 ఏళ్ల వయసులోనూ ఆయన వరుసగా ప్రాజెక్టులు చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వెంకీ సినిమా ఖరారు

త్రివిక్రమ్ దర్శకత్వంలో... వెంకటేశ్ కథానాయకుడిగా తెరకెక్కనున్న సినిమా అధికారికంగా ఖరారైంది. నిర్మాత సూర్యదేవర నాగవంశీ గురువారం ఎక్స్‌లో ఈ సినిమాపై స్పష్టతనిచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై రూపొందనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలున్నాయి. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇది వరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. ప్రత్యేకమైన ఈ కలయికపై భారీ అంచనాలున్నాయి. జులైలో లేదా ఆగస్టులో ఈ సినిమా పట్టాలెక్కే అవకాశముంది.



# 'కూలీ'.. ఆ విజువల్ చూసి నేనేనా అనిపించింది: నాగార్జున




రజనీకాంత్ హీరోగా నటిస్తోన్న 'కూలీ' పూర్తిస్థాయి విజిల్ మూవీ అన్నారు నటుడు నాగార్జున. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తుందని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. 'కుబేర'లో తాను పోషిస్తోన్న పాత్రకు 'కూలీ'లో తన పాత్రకు ఎలాంటి సంబంధం లేదన్నారు. లుక్స్, బాడీ లాంగ్వేజ్, భాష, స్టైల్.. ఇలా ప్రతీ విషయంలో ఎంతో వ్యత్యాసం ఉంటుందని చెప్పారు.కుబేర గురించి మాట్లాడుతూ.. "తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన దర్శకుల్లో శేఖర్ కమ్ముల ఒకరు. నాక్కూడా ఆయన అంటే అభిమానం ఉంది. ఆయన రూపొందించిన చిత్రాలన్నీ చూశా. ఆయన కథల ఎంపిక చాలా విభిన్నంగా ఉంటుంది. రొటీన్ జానర్‌లలో సినిమాలు చేయరు. ఒక ప్రత్యేకమైన జానర్‌లో ఆయన సినిమాలు ఉంటాయి. 'కుబేర' కథతో ఆయన నా వద్దకు వచ్చినప్పుడు.. 'శేఖర్.. నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటున్నావా?' అని ప్రశ్నించాను. ఎందుకంటే ఇది ఆయన రొటీన్ స్టైల్‌కు భిన్నంగా ఉంటుంది. ప్రేక్షకులను ఆలోచింపజేసే నిజాలు ఇందులో ఉన్నాయి. శేఖర్ కమ్ముల ఎంతో రీసెర్చ్ చేసి ఈ సినిమా చేశారు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదైనా ఒక స్కామ్ లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు. సమాజంలో చూస్తున్న విషయాలనే ఇందులో చెప్పారు. పేద, ధనిక, మధ్యతరగతి కుటుంబాల్లో ఏం జరుగుతుందనే దాన్ని ఇందులో చూపించారు. తాను అనుకున్న కథను చాలా అందంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చారు"ఇక 'కూలీ' విషయానికి వస్తే.. లోకేశ్ కనగరాజ్ ఒక విజిల్ ఫ్యాక్టర్. చెన్నైలో ఆయనకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ చూశా. ఆ సినిమాలో నా పాత్ర ఎంతో కీలకంగా ఉండనుంది. నన్ను స్క్రీన్‌పై చూపించిన విధానానికి లోకేశ్‌కు ధన్యవాదాలు చెప్పాలి. ఫస్ట్ టైమ్ విజువల్ చూసినప్పుడు ఇది నేనేనా? అనిపించింది. ఇది పూర్తిస్థాయి విజిల్ మూవీ. లోకేశ్ సినిమాల్లో పాత్రలు ఎంతో అద్భుతంగా ఉంటాయి. నాకు 'విక్రమ్' మూవీ అంటే ఎంతో ఇష్టం. అందులో ఫహద్ ఫాజిల్, విజయ్ సేతుపతి ఇలా ఎవరి పాత్ర చూసినా చాలా అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలోనూ ప్రతిఒక్కరి పాత్ర గుర్తుండిపోతుంది. అదే ఈ సినిమాకు ప్లస్ పాయింట్ అని చెప్పాలి" అని నాగార్జున తెలిపారు.

# అందరికీ చేరువయ్యేలా గద్దర్ సినీ పురస్కారాల వేడుక



గద్దర్ సినీ పురస్కారాల ప్రదానోత్సవానికి చిత్ర పరిశ్రమకి చెందిన ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు తెలంగాణ ఎఫ్.డి.సి ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు. తెలుగు సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్నాయని, అదే తరహాలోనే ఈ నెల 14న హైదరాబాద్‌లో జరగనున్న పురస్కార వేడుక అందరికీ చేరువయ్యేలా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గురువారం రాత్రి హైదరాబాద్‌లో ఎఫ్.డి.సి తరఫున విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన దృష్ట్యా ఆయన ఈ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, మృతులకు సంతాపం ప్రకటించిన అనంతరం దిల్‌రాజు గద్దర్ సినీ పురస్కారాల వేడుక వివరాల్ని వెల్లడించారు."తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రభుత్వం తరఫున 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న పురస్కార వేడుక ఇది. విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్.డి.సితోపాటు, చలన చిత్ర పరిశ్రమకూ ఉంది. 14న సాయంత్రం 6 గంటలకి వేడుక ప్రారంభం అవుతుంది. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశాం. 2014 నుంచి 2023 వరకూ ప్రతి ఏడాది మూడు ఉత్తమ చిత్రాల్ని ఎంపిక చేశాం. ప్రతి చిత్రానికి సంబంధించిన హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాత... నలుగురూ పురస్కారాలు అందుకునేలా తొలిసారి ఏర్పాట్లు చేశాం. 2024కి సంబంధించిన పురస్కారాల్నీ ప్రదానం చేస్తాం. గురువారంతో అందరికీ ఆహ్వానాలు అందాయి" అన్నారు దిల్ రాజు. ఈ వేడుక హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా జరగనుంది.

# దీపికా పదుకొణె రూ.25 కోట్లు డిమాండ్!.. దర్శకుడు ఏమన్నారంటే!





బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణె తన డిమాండ్ల కారణంగా ఓ భారీ ప్రాజెక్ట్‌ను వదులుకోవాల్సి వచ్చిందనే వార్త సోషల్ మీడియాలో వైరలైన విషయం తెలిసిందే. వర్కింగ్ అవర్స్, భారీ పారితోషికం డిమాండ్ చేశారని, అందువల్లే ఆమెను చిత్రబృందం తొలగించిందని ప్రచారం జరిగింది. తాజాగా బాలీవుడ్ దర్శకుడు కబీర్ ఖాన్ ఈ విషయాలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు."నేను 500 మంది సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాను. సినీ రంగంలోని వారికి కూడా సొంత జీవితాలు ఉంటాయి. వారి ఆరోగ్యం కూడా ముఖ్యమే. వర్కింగ్ అవర్స్ విషయంలో దీపికా డిమాండ్ న్యాయమే. బాలీవుడ్ స్టార్ హీరోలు ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్‌లు కూడా 8 గంటల షిఫ్ట్‌లోనే పని చేస్తారు. దీపికా విషయంలో ఇది ఎందుకు తప్పుగా పరిగణిస్తున్నారో అర్థం కావడం లేదు. దీన్ని నిరాకరించడానికి దర్శకులకు సరైన కారణం ఉండాలి. సినిమా రంగంలో ఉన్నవారు షూటింగ్‌ల కోసం వారి వ్యక్తిగత జీవితాలను త్యాగం చేయాలనే విషయాన్ని నేను అంగీకరించను. నేనెప్పుడూ 12 గంటలకు మించి షూటింగ్ చేయలేదు. అలాగే, ఆదివారాల్లోనూ చిత్రీకరణ చేయను" అని చెప్పారు.ఇక దీపికా రూ.25 కోట్లు డిమాండ్ చేయడంపై కబీర్‌ఖాన్ తన అభిప్రాయాన్ని తెలిపారు. ప్రేక్షకాదరణ ఉన్న నటీనటులు ఎవరైనా తగిన పారితోషికానికి అర్హులేనన్నారు. వ్యక్తులను చూసి కాకుండా వారికి ఉన్న స్టార్‌డమ్ చూసి రెమ్యూనరేషన్ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఈ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దీపికా ప్రాజెక్ట్‌పై వస్తోన్న వార్తల గురించి ఆమె స్పందించకపోయినప్పటికీ బాలీవుడ్ తారలు ప్రత్యక్షంగా పరోక్షంగా.. వేదికపై, ఇంటర్వ్యూల్లోనూ దీని గురించి మాట్లాడుతున్నారు.